

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి



వేడుకలకు హాజరైన స్థానికులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

● పోలీస్ పరేడ్ మైదానంలో పతాకాన్ని ఎగురవేసిన కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 26: గణతంత్ర దిన వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లాలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఎండా ఎగుర వేశారు. చిత్తూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లాస్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.05 గంటలకు కలెక్టర్ షన్మోహన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎస్పీ రిషాంత్ రెడ్డితో కలిసి టాప్‌లేని వాహనంలో పరేడ్ మైదానంలో తిరిగారు. పోలీసులు, ఎన్‌సీసీ క్యాడెట్ల కవాతులను, వివిధ శాఖల శకటాల ప్రదర్శనను వీక్షించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 170 మందికి ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన, ప్రసంగ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఇ.భీమారావు, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, జేసీ శ్రీనివాసులు, డీఎఫ్‌వో చైతన్యకుమార్ రెడ్డి, మేయర్ అముద, జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి కరుణ కుమార్, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్, డీఆర్వో రాజశేఖర్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రమ్య, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీవో చిన్నయ్య, కమిషనరు అరుణతో పాటు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ శకటానికి ప్రథమ బహుమతి

జిల్లాలోని 12 శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. వీటిలో వ్యవసాయ, విద్యాశాఖ, చిత్తూరు నగరపాలక సంస్థ శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పురస్కారాలు లభించాయి. వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, డీఈవో విజయేంద్ర రావు, ఎస్ఎస్ ఏపీవో వెంకటరమణా రెడ్డి, కమిషనరు అరుణ జ్ఞాపికలు స్వీకరించారు.



వ్యవసాయశాఖ శకటం



రూ.1897 కోట్ల మెగా చెక్కుల పంపిణీ



డీఆర్డీఏ ద్వారా బ్యాంకు లింకేజీ, శ్రీనిధికి చెందిన రూ.1615 కోట్లు.. మెప్మా సంస్థచే బ్యాంకు లింకేజీ రూపేణ రూ.281 కోట్ల మెగా చెక్కులను కలెక్టరు అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా లబ్ధిదారులకు రూ.1.74 లక్షల విలువచేసే ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, ల్యాప్‌టాప్‌లను ఇచ్చారు. డీఆర్డీఏ పీడీ తులసి, మెప్మా పీడీ ఎ.రాధమ్మ, వికలాంగులశాఖ ఏడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా, పోలీసు పరేడ్ మైదానంలో ప్రభుత్వశాఖలచే ఏర్పాటు చేసిన స్టాళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

డీఆర్‌డీఏ తరపున బ్యాంకు లింకేజీ చెక్కు అందజేస్తున్న కలెక్టర్

వేగవంతంగా ఎన్‌హెచ్‌ల నిర్మాణం

జిల్లా ప్రగతి ప్రసంగంలో కలెక్టర్

చిత్తూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 97 కిలోమీటర్ల బెంగుళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే, 75 కిలోమీటర్ల చిత్తూరు- తచ్చూరు ఆరు వరుసల హైవే నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ షన్మోహన్ అన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో ఆయన జిల్లా ప్రగతిపై ప్రసంగించారు. ఈ ఎన్‌హెచ్‌ల నిర్మాణం ఈ ఏడాది ఆఖరునాటికి పూర్తవుతాయన్నినరు. 307 గ్రామాల్లో 383745 ఎకరాల రీసర్వే చేసి 90288 భూహక్కు పత్రాలను అందించామన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు ఆడుదాం ఆంధ్రాను నిర్వహిస్తున్నామన్నారు. 15060 డ్వాక్రా గ్రూపులకు రూ.1429 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను, 27539 సంఘాలకు రూ.183 కోట్ల రుణాలను అందించామన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూ.934 కోట్లను ఖర్చు చేసి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచామన్నారు. ఆయా పథకాల గురించి వివరించారు.

చిత్తూరులో 'ఎట్ హోం'



ఆహూతులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్ దంపతులు

చిత్తూరు కల్చరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ షన్మోహన్ దంపతులు ఎట్ హోం కార్యక్రమంలో తేనేటి విందు ఇచ్చారు. ఎట్ హోం కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులకు కలెక్టర్ దంపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ తేనేటి విందుకు కరిష్మా



పుంగనూరు రూరల్: గతేడాది పదోతరగతిలో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన పుంగనూరు విద్యార్థి ఎస్.కరిష్మాను శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు. పుంగనూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈమెకు 585 మార్కులు వచ్చాయి. దీంతో రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడ రాజ్‌భవన్‌కు సాయంత్రం 4 గంటలకు హాజరు కావాలని వీరికి ఆహ్వానం వచ్చింది. ఈ మేరకు తండ్రి ఎస్.ఇంతియాజ్‌తో కలిసి ఆమె రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో తేనీటి విందులో పాల్గొనగా కరిష్మాను ఆయన అభినందించారు.





జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షన్మోహన్

రూ.7 కోట్లకు బోర్డు తిప్పేసిన 'లిల్లీ'

● పుంగనూరు పోలీసులను ఆశ్రయించిన ఇన్వెస్టర్లు ● ప్రధాన ఏజెంట్‌పై చీటింగ్ కేసు



ఏజెంట్ నౌహిరా

పుంగనూరు, జనవరి 26: మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో పెట్టిన డబ్బుకు రెట్టింపు ఇస్తామని దాదాపు రూ.7 కోట్లు కట్టించుకున్న లిల్లీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ పుంగనూరులో బోర్డు తిప్పేసింది. పదిరోజులుగా డబ్బులు పడకపోవడం, సరైన సమాధానం ఇవ్వకపోవడంతో శుక్రవారం కంపెనీ వద్దకెళ్లి పలువురు ఏజెంట్‌ను నిలదీశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగు చూసింది. బాధితులు తెలిపిన ప్రకారం.. పుంగనూరు కొత్తఇండ్లులో ఐదు నెలల కిందట లిల్లీ లోన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్ కంపెనీకి సంబంధించి ఎస్.నౌహిరా కార్యాలయం ప్రారంభించారు. సభ్యత్వ నమోదు, డబ్బు కట్టుకునేందుకు సిబ్బందిని నియమించారు. ఒక వ్యక్తి రోజుకు రూ.543 చెల్లిస్తే రెట్టింపు అవుతుందని తెలిపారు. ప్రతి ఏజెంట్ 20మంది సభ్యులను చేర్పించి డబ్బులు డిపాజిట్ చేయిస్తే వారికి కమీషనుతో పాటు ప్రతి నెలా రూ.1000 వేతనం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో ఏజెంట్లు తామూ డబ్బు కట్టి.. సభ్యులనూ చేర్పించారు. ఇలా పుంగనూరు, మదనపల్లె, సోమల, చౌడేపల్లె, పలమనేరు, చిత్తూరు, తిరుపతి తదితర ప్రాంతాలకు చెందిన వారి నుంచి భారీగా సభ్యత్వం చేయించారు. డబ్బు కట్టిన వారికి పేరు లేకుండా ఏజెంట్లకు సర్టిఫికేట్ ఆఫ్ పార్టిసిపేషన్ అంటూ పత్రాలు ఇచ్చారు. రూ.1000 నుంచి దాదాపు రూ.10లక్షలు కూడా ఇందులో చెల్లించిన వారు చాలా మంది ఉన్నారు. లిల్లీ యాప్ ప్రధాన కార్యాలయం హరియాణాలో ఉన్నట్లు చెప్పారు. దాదాపు రూ.7 కోట్లకుపైగానే కంపెనీకి చెల్లించి ఉంటారని చెబుతున్నారు.



ఏజెంట్లకు అందజేసిన సర్టిఫికెట్

పది రోజులుగా అందని డబ్బులు

లిల్లీయాప్‌లో డిపాజిట్ చేసిన వారికి మొదట్లో నమ్మకం కోసం కంపెనీ డబ్బులు వేయడంతో చాలా మంది నమ్మారు. పలువురు మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు, డ్వాక్రాసంఘాల మహిళలు సభ్యత్వాలు తీసుకుని డిపాజిట్లు చేశారు. ఇలా పుంగనూరు ప్రాంతంలోనే దాదాపు మూడు వేల మంది చేరినట్లు తెలిసింది. ఒక్కో ఏజెంట్ 20 మంది నుంచి 300 మందిని చేర్పించినట్లు సమాచారం. కంపెనీ వారు ఊరు 10 రోజులుగా కంపెనీ ఎలాంటి డబ్బులు చెల్లించలేదు. వాట్సప్ గ్రూపులో సమాధానాలు ఇవ్వకపోవడం, యాప్ పనిచేయలేదు. దీంతో డబ్బులు చెల్లించిన వారు ప్రతి రోజూ పుంగనూరులోని ఆఫీసుకు వచ్చి విచారించేవారు. ఇలా శుక్రవారం పలువురు వచ్చి ప్రథమ ఏజెంట్ నౌహిరాను విచారించగా తనకే డబ్బురావాలని, కంపెనీ వారు స్పందించలేదని, తనకు సంబంధంలేదని చెప్పారు. దీంతో బాధితులు గొడవ చేసి ఈవిషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో నౌహిరాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఏజెంట్‌పై చీటింగ్ కేసు

కొత్తఇండ్లులోని లిల్లీ యాప్ కంపెనీ తమను మోసం చేసిందని పుంగనూరుకు చెందిన నవాజ్‌అలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రధాన ఏజెంట్ నౌహిరాపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ రాఘవరెడ్డి శుక్రవారం రాత్రి మీడియాకు తెలిపారు. నవాజ్‌అలీ, ఆయన కుటుంబీకులు 20 మంది రూ.6.79 లక్షలు చెల్లించగా ఇప్పటి వరకు రూ. 2.73 లక్షలు వచ్చిందని, మిగిలిన రూ.4.06 లక్షలు రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు ఈ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఇతర ప్రాంతాల నుంచీ బాధితులు ఫిర్యాదులు చేస్తున్నారని, ఎంత మంది చెల్లించారు, ఎంతకట్టారు తదితర విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

26 మంది ఎంపీడీవోల బదిలీ

చిత్తూర్ కలెక్టరేట్ జనవరి 26: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మూడేళ్లకు మించి ఒకే స్థానంలో పనిచేస్తున్న ఎంపీడీవోలను బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. 65 మంది ఎంపీడీవోలలో 26 మంది బదిలీ అయ్యారు. వీరిలో 23 మందిని నెల్లూరు, ముగ్గురిని కడప జిల్లాకు బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా నుంచి చిత్తూరు ఉమ్మడి జిల్లాకు 17 మంది వస్తున్నారు. బదిలీ అయిన వారిని వెంటనే రిలీవ్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నెల్లూరుకు జిల్లాకు వెళ్లే ఎంపీడీవోలు: గంగయ్య, ఎం.శంకరయ్య, జి.సుధాకర్, కె.వెంకటేశులు, ఎ.ప్రేమ్ రాజ్ కుమార్, వీఆర్ నాగరాజు, షేక్ తాజ్మహార్, కేఎస్ బాలాజీ, పి.శేషగిరిరావు, వి.అరుణ, వి.భానుమూర్తి రావు, పీఎంఆర్ ప్రభాకర్, కె.సురేష్‌బాబు, ఎస్.మనోహర్ రాజు, టి.చంద్రమౌళి, కె.శ్రీనివాసులు, ఎ.మహమ్మద్ రఫీ, పి.సాయిలహరి, కె.రామచంద్ర, ఒ.శివరాజు, డి.నీలకంఠేశ్వర రెడ్డి, లీలా మాధవి, ఎస్.అబ్దుల్ కలాం ఆజాద్ ఉన్నారు.

కడపజిల్లాకు: ఎ.అమరనాథ్, బి.ఇందిరమ్మ, పి.సురేంద్రనాథ్ ఉన్నారు

నెల్లూరు జిల్లా నుంచి ఉమ్మడి జిల్లాకు వచ్చే ఎంపీడీవోలు వీరే

ఎం.బ్రహ్మయ్య, బి.సింగయ్య, ఎం.గోపి, ఇస్సాక్ ప్రవీణ్, ఎం.భాస్కర్, ఎ.మధుసూదన్ రావు, కె.నాగేంద్రబాబు, కె.ప్రత్యూష, కె.గోవర్ధన, జి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వరరావు, వీవీ సూర్యసాయి, ఎం.భవాని, కె.శాలిత్, కె.వి.శివప్రసాద్, కె.సురేష్ బాబు, పి.ప్రసన్న కుమార్.

ఎక్సైజ్ సీఐలకు స్థానచలనం

చిత్తూరు సిటీ, జనవరి 26: జిల్లాలో ఎక్సైజ్ సీఐలను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.చిత్తూరు విజిలెన్స్ ఏసీ సత్యనారాయణ ప్రొద్దుటూరు ఐఎంఎఫ్ఎల్ డిపోకు, చిత్తూరు ఎసీ వింగ్ సీఐ వీరారెడ్డి నంద్యాల ఆర్ఎంవో ఐఎంఎఫ్ఎల్ డిపోకు, చిత్తూరు ఏపీఎస్‌బీసీఎల్ సీఐ లక్ష్మణరావు డిస్టలరీ వింగ్‌కు, చిత్తూరు ఏసీఎస్‌బీసీఎల్ డిపో సీఐ లావణ్య డిస్టలరీ వింగ్‌కు, అనంతపురం ఏసీ విజిలెన్స్ అన్నపూర్ణ చిత్తూరుకు, అనంతపురం ఏపీఎస్‌బీసీఎల్ ఐఎంఎల్ సీఐ గురుమూర్తి రెడ్డి చిత్తూరు ఆర్ఎంవోగా, కడప ఏపీఎస్‌బీసీఎల్ విజిలెన్స్ ఏసీ సరళాదేవి చిత్తూరు విజిలెన్స్ ఏసీగా,చిత్తూరు ఎంబీడీఎల్ సీఐ గౌరి డిస్టలరీ వింగ్‌కు, కడప ఈగల్ డిస్టలరీ వింగ్ సీఐ నీరజ డిస్టలరీ వింగ్‌కు బదిలీ అయ్యారు.

టీడీపీ సానుభూతిపరుడి భూమిలో లేఅవుట్

● కక్ష సాధింపే వైసీపీ లక్ష్యమని బాధితుడి మండిపాటు

కుప్పం, జనవరి 26: ఎక్కడా స్థలమే లేనట్లు టీడీపీ సానుభూతిపరుడి భూమిని ఎంచుకున్నారు. కనీసం పంచాయతీ తీర్మానం లేకుండా జగనన్న హౌసింగ్ కాలనీకోసమంటూ చకచకా చదును చేసేశారు. ఇది తన మీద కక్షసాధింపు చర్యతో వైసీపీ నేతలు చేస్తున్న భూ ఆక్రమణ అని బాధితులు వాపోతున్నారు. ప్రాణాలైనా ఇస్తాం కానీ భూమిని వదులుకోబోమని తెగేసి చెబుతున్నారు. బాధితుడు తెలిపిన ప్రకారం.. కుప్పం మండలం కొట్టాలూరు పంచాయతీ సిద్ధప్పనూరు గ్రామానికి చెందిన మాణిక్యం అనే రైతు కుటుంబం అధీనంలో ఏళ్లతరబడి సుమారు 4 ఎకరాల భూమి ఉంది. అతడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కొందరు అధికారులు, వైసీపీ నేతలు ఎక్స్‌కవేటర్లతో పొలంలోని చెట్లను, పొదలను తొలగించి చదును చేశారు. అది డీకేటీ భూమి కాబట్టి, స్వాధీనం చేసుకుని హౌసింగ్ కాలనీకి కేటాయించామని బదులిచ్చారు. దీనిపై బాధితుడు మాణిక్యం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ భరత్ వన్నెకుల క్షత్రియులను ఉద్ధరిస్తామని చెప్పుకుంటూ అదే కులానికి చెందిన తనపై టీడీపీ సానుభూతిపరుడన్న కారణంతో కక్ష తీర్చుకోవడం దారుణమని మండిపడ్డారు. తమకున్న ఈ భూమి ఆధారాన్నీ దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చుట్టుపక్కల అధికార పార్టీకి చెందిన డీకేటీ భూములు ఎన్నో ఉన్నాయని, వాటిని వదిలిపెట్టి మధ్యలో ఉన్న తన భూమిని ఆక్రమించుకోవడం ఏమిటని నిలదీశారు. ప్రాణాలు పోయినా భూమిని వదులుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు.



హౌసింగ్ కాలనీకోసం చదును చేసిన మాణిక్యం భూమి

వాలీబాల్ పోటీల్లో గంగవరం హైస్కూల్ విద్యార్థుల విజయం



గంగవరం, జనవరి 26 : ఆడుదాం ఆంధ్రలో భాగంగా జరిగిన వాలీబాల్ పోటీలలో గంగవరం హైస్కూల్ పూర్వ విద్యార్థులు విజయం సాధించారని హెచ్ఎం పరశురామ్ తెలిపారు. శుక్రవారం విజేతలుగా నిలిచిన పూర్వ విద్యార్థులను గంగవరం హైస్కూల్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. గంగవరం హైస్కూల్‌లో చదువుకొని నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటి ప్రథమ స్థానం దక్కించుకొని రూ.35 వేలు నగదు బహుమతి అందుకుని జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం, పీడీ సరస్వతి, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శ్యామల తదితరులు అభినందించి, వారి ప్రతిభను కొనియాడారు.

రైలు నుంచి జారిపడి ఒకరి మృతి



కుప్పం రూరల్, జనవరి 26: కుప్పం మండలం మల్లానూరు రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం రైలునుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి (45) మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నేడు త్యాగరాజ ఆరాధనోత్సవాలు

పలమనేరు, జనవరి26 : బెంగళూరు జేటీడీ సంస్థ, పలమనేరు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో శనివారం త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల ప్రతినిధులు ధనంజయ, తులసినాథం నాయుడు తెలిపారు. పలమనేరు గంగమ్మ తోపులో ప్రముఖ సంగీత విద్వాంసులు త్యాగరాజ కృతులు ఆలపిస్తారని, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు వి.కోటలో 'ఆసరా'

వి.కోట, జనవరి 26: వి.కోట బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ యువరాజ్, ఎంపీడీవో మహ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

ఘనంగా 13వ బాస్ వార్షికోత్సవం



హాజరైన బలిజ సంఘం సభ్యులు, ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్

పలమనేరు, జనవరి26 : పలమనేరులోని వీటీఎస్ కల్యాణ మండపంలో శుక్రవారం బలిజ అభ్యుదయ సేవాసంఘం 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ పలమనేరులోని బలిజ అభ్యుదయ సేవాసంఘం పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఒక ఆదర్శ సంఘంగా నిలిచిందని, పలమనేరును మార్గదర్శకంగా తీసుకొనే పుంగనూరు, మదనపల్లి పట్టణాల్లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సుధాకర్, ఏకేమూర్తి, ఆకుల గజేంద్రప్రసాద్ లను, సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. 15 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్యే మనోహర్, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, తిరుపతి జనసేన ఇన్‌చార్జి కిరణ్‌రాయల్, జేఎంసీ శివ, ఆకుల గజేంద్రప్రసాద్, నానబాల లోకేష్, పోతపోల రామ్మూర్తి, దేవినేనిరాణి, రమేష్, పూలవేణుగోపాల్, మదనపల్లి నుంచి బిపిఎల్ విజయ్, ఆంజనేయకుమార్, భాస్కర్, పుంగనూరు నుంచినానబాల గణేష్, పూలత్యాగరాజు, మణి, పుత్తూరు నుంచి గోపిరాయల్, నాగరాజు, వి.కోట నుంచి బాలగురునాథ్, శివ, రమణ, హిందూపురం నుంచి రవి, మహేష్, కోనేటినరేంద్ర, మధు, బాస్ గౌరవాధ్యక్షులు సుధాకర్, అధ్యక్షులు పీజేసీబాబు, ప్రధానకార్యదర్శి అక్కంగారి కిరణ్‌కుమార్, ఏకేమూర్తి, లక్ష్మీపతి, గాజుల చంద్ర, చెంచురెడ్డి, దైవప్రసాద్, నరసింహులు, కందాలనరేష్, అక్కంగారి హేమంత్, రాగిపాళ్యంరవి, యాజమాన్యం శ్రీధర్, పగడాలప్రవీణ్, పూల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు ఆర్థిక సాయం

చౌడేపల్లె, జనవరి26: మండలంలోని చుక్కావారిపల్లెకు చెందిన టీడీపీ కార్యకర్తలు శివ, మణి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో టీడీపీ మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గిరిరాజు, అనిల్ రాజు, ఆదినారాయణ, జగదీష్, మునిచంద్ర, కుమార్ పాల్గొన్నారు.

నేడు ఖోఖో, బాడ్మింటన్ పోటీలు

పలమనేరు, జనవరి26 : పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 27వ తేది నియోజకవర్గ స్థాయి ఖోఖో, బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ మనోజ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు శనివారం ఉదయం 9గంటలకు చేరుకోవాలని కోరారు.

విశ్రాంత ఫైర్‌స్టేషన్ అధికారి విజయ్‌కుమార్ మృతి



పలమనేరు, జనవరి 26 : పట్టణానికి చెందిన విశ్రాంత ఫైర్ స్టేషన్ అధికారి ఎం. విజయ్‌కుమార్ ఈనెల గురువారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. విజయ్‌కుమార్ మృతి పట్ల చిత్తూరు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్ష , కార్యదర్శులు కె.వి. రమణ, సీ.పి. ప్రకాష్, బాలాజీ, కార్యవర్గసభ్యులు, కౌన్సిలర్ కె.ఎం. నాగరాజు తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన భౌతిక కాయానికి వారు నివాళులు అర్పించారు.

చల్లా బాబుకు కలిసిన బీటీఎఫ్ సభ్యులు



రొంపిచెర్ల, జనవరి26: పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డిని శుక్రవారం ఆయన స్వగృహం వద్ద బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు మర్యాదపూరకంగా కలిసి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బీటీఎఫ్ సభ్యులు గత పదేళ్లుగా చేసిన వివిధ కార్యక్రమాలను తెలియజేసే పుస్తకాన్ని అందజేశారు. బీటీఎఫ్ సభ్యులు కోక కేశవ్, వెంకటేశ్వర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



కుప్పం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ తదితరులు, పలమనేరు మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, పుంగనూరు కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు

కుప్పం, జనవరి 26: రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీఎస్.మునిరత్నం, విస్తరణ కమిటీ కన్వీనర్ డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు అన్నారు. కుప్పంలోని ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పాలకులు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను ప్రజలకు దూరం చేసి దౌర్జన్యాలు, దాడులే పరమావధిగా విర్రవీగుతున్నారని విమర్శించారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సైతం గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ రాధిక జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పీఈఎస్ వైద్య కళాశాల, కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో యాజమాన్యంతోపాటు ప్రిన్సిపాల్ పతాకావిష్కరణ చేశారు.

పలమనేరు : మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ జాతీయ జెండాను ఎగురవేశారు. కమిషనర్ కిరణ్‌కుమార్, చైర్‌పర్సన్ చాముండేశ్వరి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి , శాఖా గ్రంథాలయం వద్ద విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, శాఖా గ్రంథాలయ అధికారి హేమంత్‌కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు.

పుంగనూరు రూరల్ : న్యాయమూర్తి వాసుదేవరావు, మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, సీఐ రాఘవరెడ్డి, తహసీల్దార్ సీతారామ్, మెడికల్ ఆఫీసర్ మధుసూదన్, ప్రభుత్వ డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ రాజశేఖర్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కమలాకర్, ఎంఈవో చంద్రశేఖర్ వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి పాఠశాలలో డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, శ్రీచైతన్య టెక్నో స్కూల్, భాష్యం, కృష్ణారెడ్డి చైతన్య, ఎంసీవీ కాలేజీలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శాంతిపురం: ఎంపీడీవో హేమమాలిని, ఎస్ఐ సుమన్, డాక్టర్ వంశీకృష్ణ, శాంతిపురం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్, ప్రధానోపాధ్యాయులు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. మఠం, ఎం.శాంతంపల్లె, ఎంకేపురం పాఠశాలల విద్యార్థులకు బెంగళూరుకు చెందిన ఆక్విన్ కంపెనీ వారు విద్యార్థులకు బ్యాగులు, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు.

సదుం : ఎస్ఐ మారుతి, జడ్పీటీసీ సోమశేఖర రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప వారివారి కార్యాలయాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వామి చిన్మయానంద మిషన్ నిర్మలానంద విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

బైరెడ్డిపల్లె : ఎంపీపీ రెడ్డెప్ప ఎంపీడీవో రాజేంద్రబాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి, ఎంఈవోలు సాయిలీల, సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సోమల: ఎంపీపీ ఈశ్వరయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధరం నాయుడు, పెద్దఉప్పరపల్లె పశువైద్యశాల డాక్టరు చందనప్రియ, ఎస్ఐ నరసింహులు, ఏఈ మహేంద్రరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ నాయుడు వారివారి కార్యాలయాల్లో పతాకావిష్కరణలు చేశారు.

రామకుప్పం : తహసీల్దారు మురళి, ఎంఈఓ నారాయణ, ఎస్ఐ శివకుమార్, ఏడీ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు సుజాత, జయశ్రీ జనార్ధన్ నాయుడు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రామకుప్పం టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

చౌడేపల్లె : తహసీల్దార్ మాధవరాజు, ఎంపీడీవో సుధాకర్, ఎంఈవో కేశవరెడ్డి, ఏఎస్ఐ వాసు, బోయకొండలో చైర్మన్ నాగరాజరెడ్డి వారివారి కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

వి.కోట : ఎంపీపీ యువరాజ్, తహసీల్దార్ చిట్టిబాబు, సీఐ లింగప్ప, సర్పంచ్ పీ.ఎస్.లక్ష్మి, హెచ్ఎంలు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

గంగవరం : ఎంపీపీ వెంకటరమణ, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, సీఐ కృష్ణమోహన్, తహశీల్దార్ అమరనాథ్, ఎంఈఓ వేణుగోపాల్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రొంపిచెర్ల : ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పురుషోత్తంరెడ్డి జాతీయ పతాకం ఆవిస్కరించారు బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వివిధ ప్రజాసంఘల నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు.



కుప్పం పీఈఎస్‌లో ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణారావు



పలమనేరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న రేణుకారెడ్డి



సోమల ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనం



చౌడేపల్లెలో తహసీల్దార్ కార్యాలయం వద్ద, పుంగనూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో, బైరెడ్డిపల్లె ఎమ్మార్సీ కార్యాలయం వద్ద, కుప్పంలో గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్ తదితరులు

రాజ్యాంగ విధులు తప్పక పాటించాలి : వీసీ

గుడుపల్లె, జనవరి 26 : రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులతోపాటు విధులను ప్రతి ఒక్కరూ పాటించాలని ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మధుజ్యోతి పేర్కొన్నారు. ద్రావిడ వర్సిటీలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగుర వేసి వందనం చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశం పట్ల మన బాధ్యతను ఎలా నిర్వర్తించాలో ఆలోచించాలన్నారు. ఎందరో త్యాగాలు, పోరాటాలు చేస్తేనే మనకు స్వాతంత్రం వచ్చిందని, మనం ఏ విధంగా రాజ్యాంగ విలువలు పాటిస్తున్నామో ప్రశ్నించుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర సాధనకు ప్రాణత్యాగాలు చేసిన మహాత్ములను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఎంపీడీవో తాజ్ మస్రూర్, ఎస్ఐ లక్ష్మీకాంత్, ప్రిన్సిపాల్ వెన్నెల తదితరులు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.



ద్రావిడ వర్సిటీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న వీసీ మధుజ్యోతి

ఉత్తమ సేవలకు పురస్కారాలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలువురు ఉద్యోగులు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారి సేవలు కొనియాడుతూ సిబ్బంది అభినందించారు.



ప్రశంసాపత్రాలతో పలమనేరు మున్సిపల్ మేనేజర్, సిబ్బంది, తహసీల్దార్లు సీతారామ్, మాధవరాజు, ఎంఈఓ లీలారాణి, ఎస్ఐ మోహన్‌కుమార్



సోమల కార్యదర్శి సుధాకర్ కుమార్

డాక్టరు విజయచందర్, డాక్టరు సావిత్రి, సీఐ రాఘవరెడ్డి, ఎంపీహెచ్ఈవో ఉదయభాస్కర్, అంగన్‌వాడీ అమృతకుమారి, 108 సిబ్బంది గణేష్



ఏఎస్ఐ జయకృష్ణ, కానిస్టేబుల్ సతీష్, కొంగాటం కార్యదర్శి నరేష్, విజలాపురం కార్యదర్శి బాబు, పీహెచ్‌సీ ఉద్యోగి రమేష్, స్టాఫ్‌నర్స్ శశికళ

ద్రాక్ష అలంకరణలో విరూపాక్షి మారెమ్మ



పుంగనూరు రూరల్, జనవరి26: పట్టణ నడిబొడ్డులో వెలసిన విరూపాక్షి మారెమ్మ శుక్రవారం ద్రాక్ష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మహిళలు ఉపవాసాలతో అమ్మవారిని దర్శించుకుని చీరలు, రవికలు మొక్కులు చెల్లించారు.

బాటగంగమ్మకు విశేష పూజలు



బైరెడ్డిపల్లె, జనవరి 26 : స్థానిక బాటగంగమ్మ ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు నాగేంద్ర, జయచంద్ర అమ్మవారికి అభిషేకంచేసి ప్రత్యేకపూజలు జరిపారు. మహిళలు దీపారాధనలతో మొక్కులు చెల్లించుకున్నారు.

బోయకొండలో రాహుకాల పూజలు



చౌడేపల్లె, జనవరి 26: బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, రాహు కాలంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి, ఈవో చంద్రమౌళి భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నోటు పుస్తకాల వితరణ



పలమనేరు, జనవరి26 : జిల్లా ఎస్టీయూ సంఘ ఉపాధ్యక్షుడు పి. చెంగల్రాయన్ శుక్రవారం పలమనేరు మండలం నక్కపల్లి పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలను చంపిన వారిపై చర్యలేవి ?

జయహో బీసీ సభలో టీడీపీ నేతలు

శాంతిపురం, జనవరి 26 : నా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలంటూ ప్రేమ వొలకబోసే సీఎం జగన్... బీసీలను కిరాతకంగా చంపిన సొంతపార్టీ నేతలపై చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పిఎస్ మునిరత్నం, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ ప్రశ్నించారు. శుక్రవారం శాంతిపురం మండలంలో టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు శరవణకుమార్ అధ్యక్షతన జయహో బీసీ కార్యక్రమం జరిగింది. పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. పక్కనే ఏర్పాటు చేసిన సభలో వారు ప్రసంగించారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్య అనే బీసీ నాయకుడిని అతి కిరాతకంగా గొంతు కోసి చంపిన వారిపై, అలాగే తమ అక్కను ఎందుకు వేధిస్తున్నారని వెంకటరెడ్డి అనే వైసీపీ నేతను ప్రశ్నించిన అమర్‌నాథ్ గౌడు అనే బాలుడిని నోట్లో గుడ్డ కుక్కి కిరాతకంగా పెట్రోలు పోసి చంపిన వారిపై చర్యలేవి అని ప్రశ్నించారు. ఇలా రాష్ట్రంలో 72 మంది బీసీలను చంపిన మీరు బీసీలు గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలోని 16 విశ్వవిద్యాలయాల్లో 9..మంది బీసీలకు వీసీలుగా అవకాశం ఇచ్చిన చంద్రబాబు ఆ తరువాత వైసీపీ పాలనలో కేవలం ఒక యూనివర్సిటీలో మాత్రమే బీసీలకు అవకాశం ఇచ్చారన్నారు. బీసీలు రాజకీయంగా ఎదగాలని 34 శాతం రిజర్వేషన్ టీడీపీ కల్పిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 24 శాతానికి తగ్గించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇలా అనేక రకాలుగా బీసీలను అణగదొక్కుతున్న వైసీపీని బీసీలంతా ఏకమై తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. తరువాత బీసీ నేతలను ఘనంగా సన్మానించారు. శివరామపురం పంచాయతీ నుంచి పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్యామల, నేతలు కానిపాకం వెంకటేష్, జీఎం రాజు, వైద్యం శాంతారాం, సింగిరి శ్రీనివాసులు, మాధవ, వామనమూర్తి, వెంకటష్, శేఖర్, సుబ్రమణ్యం, శివశంకర్, ఉదయకుమార్, మురళి, రమేష్, రుద్రప్ప, గోపాల్, రాజేంద్ర, విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, మణి, బాలు, జయరామిరెడ్డి, మునిరెడ్డి, ఆంజనేయరెడ్డి, భాస్కర్, నారాయణస్వామి, పెద్దన్న, ప్రకాష్, రమేష్‌రెడ్డి, జనసేన నేతలు నరేష్, కిషోర్‌కుమార్, పవీన్‌కుమార్, వేలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, హాజరైన బీసీ నేతలు కార్యకర్తలు

జెండా ప్రదర్శన



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్వేటినగరంలో 650 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. - కార్వేటినగరం



పులిచెర్ల మండలం మంగళంపేట ఉన్నత పాఠశాలఆధ్వర్యంలో విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాను ఊరేగించారు. ఈ జెండా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. - కల్లూరు



చిత్తూరులో ఏబీవీపీ బాగ్ కన్వీనర్ పవన్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 175 అడుగుల త్రివర్ణ పతాకాన్ని వివేకానందుడి విగ్రహం నుంచి గాంధీ విగ్రహం సర్కిల్ వరకు ప్రదర్శించారు. బీజేపీ నేత చిట్టిబాబు, ఏబీవీపీ నాయకులు గజేంద్ర, శ్రవంత్, మహేష్, గౌతమ్, విద్యార్థులు పాల్గొన్నారు. - చిత్తూరు (సెంట్రల్)

'ఉత్తమ' సేవలకు పురస్కారం

జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 170 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందజేశారు.



కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి - ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి - గురుకుల విద్యాలయ సొసైటీ కో- ఆర్డినేటర్ జయభారతి



ఐసీడీఎస్ పీడీ నాగశైలజ - వ్యవసాయాధికారి మురళీకృష్ణ - ఎస్ఎస్ఏ పీడీ వెంకటరమణారెడ్డి - ఎన్నికల విభాగ ఐటీ ప్రోగ్రామర్ ఉమాపతి నాయుడు - సెబ్ ఏఎస్పీ శ్రీలక్ష్మి



ఏఎస్పీ సుధాకర్ - ఏఎస్పీ నాగేశ్వరరావు - పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి - ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి - చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి



నగరి డీఎస్పీ రవికుమార్ - దిశ డీఎస్పీ బాబు ప్రసాద్ - డీటీసీ డీఎస్పీ శ్రావణ్‌కుమార్ - ఎస్పీ ఎస్టీసెల్ డీఎస్పీ విష్ణు రఘువీర్ - నగరి ఎంపీడీవో లీలా మాధవి



పలమనేరు ఇండియన్ బ్యాంకు మేనేజర్ అశోక్ - పలమనేరు ఎస్‌బీఐ మేనేజర్ వినేష్‌బాబు - డీసీసీబీ డిప్యూటీ రిజిస్ట్రార్ నారాయణమ్మ - డీఆర్‌డీఏ ఏపీడీ రవికుమార్ - డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి



నగరి హౌసింగ్ ఏఈఈ శంకరప్ప - బంగారుపాళ్యం హౌసింగ్ ఏఈ గుణశేఖర్‌రెడ్డి - జిల్లా జైలర్ శంకర్‌రావు - లేబర్ అసిస్టెంట్ కమిషనర్ ఓంకార్‌రావు - జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవిరాజు



నగరపాలక సంస్థ ఏసీ గోవర్ధన్ - కార్పొరేషన్ ఏఈ రజని - కార్పొరేషన్ ఏఈ శ్రీధర్ - నగరి కమిషనర్ వెంకట్రామిరెడ్డి - గుడిపాల ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి




వి.కోట ఎంపీడీవో మహ్మద్ రఫీ - జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్ ఉషారాణి - జీడీ నెల్లూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ - సమాచార శాఖ టెక్నీషియన్లు తిలక్, సదాశివయ్య

ఓటర్ల తుది జాబితాలోనూ అవే తప్పులు

కల్లూరు, జనవరి 26: ముసాయిదా ఓటర్ల జాబితాలో దొర్లిన లోపాలను సరిదిద్దుతామని అధికారులు చెప్పారు. కానీ, తుది జాబితాలోనూ అవే తప్పులు దొర్లాయి. పులిచెర్ల మండలం పాళెం, వెంకటదాసరపల్లి, దేవళంపేట పంచాయతీల్లోని ఓటర్ల జాబితాలో వెలుగు చూస్తున్న తప్పులే దీనికి నిదర్శనం. ఫారం-7 దరఖాస్తులు ఇచ్చినా స్థానికేతరుల పేర్లు యథాజాబితాలో తప్పులుగా దర్శనమిస్తున్నారు.

రెండు జిల్లాల్లోనూ ఓటర్లు



అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో ఓటర్లుగా ఉన్న స్వరూపారాణి, రోజారాణి

పులిచెర్ల మండలం వెంకటదాసరపల్లి పంచాయతీలోని 230 పోలింగ్ స్టేషన్‌లోని ఓటర్ల జాబితాలో సీరియల్ నెంబర్ 144 నిరంజన్‌రెడ్డి, 141 రోజారాణి, 143 స్వరూపారాణికి.. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం దొడ్డిపల్లి మజారా కాకులారంపల్లి పెద్ద గాండ్లపల్లిలోసీరియల్ నెంబరు 216, 237, 234 సీరియల్ నెంబర్లలో ఓటర్లుగా ఉన్నారు. వీరు అనేక ఏళ్ల కిందట పీలేరు మండలానికి వలస వెళ్లినా వారి పేర్లు తొలగించలేదు. ఇదే పంచాయతీ పోలింగ్‌స్టేషన్ 230లో చిన్న రెడ్డెప్ప పేరు హిందీలో ఉంది.

పదేళ్ల కిందటే అత్తారింటికి వెళ్లినా..



గౌతమికి పదేళ్ల క్రితం పెళ్లయినా తొలగని ఓటు


పాళెం పంచాయతీ కొంగరవారిపల్లికి చెందిన గుమ్మడి రామకృష్ణమనాయుడు కుమార్తె గౌతమికి పదేళ్ల క్రితం వివాహమైంది. అత్తారింటికి వెళ్లారు. దీంతో తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 186లో సీరియల్ నెంబర్ 108 ఏనుగు రోహిణీప్రసాద్ చౌదరి భార్య ఏనుగు గౌతమిగా జాబితాలో ఉంది. ఇక్కడా పాళెం పంచాయతీ 241 పోలింగ్‌స్టేషన్‌లో సీరియల్ నెంబర్ 24లో గుమ్మడి గౌతమిగానే పేరు ఉంది. ఇక, 1095 సీరియల్ నెంబరులోని ఓటరు ఈశ్వరి పదేళ్ల క్రితం తిరుపతికి వెళ్లిపోయినా అధికారులు ఈపేరు తొలగించలేదు.

మృతురాలికీ ఓటు



కొంగరవారిపల్లెకు చెందిన లక్ష్మమ్మ రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఇప్పటికీ ఆమె సీరియల్ నెంబరు1068 లో ఓటరుగా ఉన్నారు.

జీరో డోరు నెంబరుతో ఓటరుగా..



దేవళంపేట పంచాయతీ 242 పోలింగ్‌స్టేషన్ ఓటర్ల జాబితాలోని సీరియల్ నెంబరు ఒకటిలో విజయ భర్త రవిగా జీరో డోర్ నెంబర్‌లో నమోదైంది. ఈ ఓటరుస్థానికంగా కాపురంలేదని, అయ్యావాండ్లపల్లి పంచాయతీ జ్యోతినగర్‌లో కాపురం ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అయితే దేవళంపేట 242 పోలింగ్‌స్టేషన్ జాబితాలో ఉండటం విడ్డూరంగా ఉంది.

ఇంకా ఓటర్లుగా స్థానికేతరులు

వెంకటదాసరపల్లి పంచాయతీలోని 231 పోలింగ్‌స్టేషన్ ఆర్.కురవపల్లిలో 49 మంది స్థానికేతరుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయని టీడీపీ నాయకుడు మోహన్‌దాస్ గతంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ 49 పేర్లకు సంబంధించి ఫారం-7 ఇవ్వగా.. 38 మందిని తొలగించి.. మిగతా 11 పేర్లను అలాగే వదిలేశారని ఆయన పేర్కొన్నారు. సీరియల్ నెంబర్లు 706 యాస్మిన్, 707 నాగిరెడ్డి, 709 రఘునాధరెడ్డి, 710 హరికిషోర్, 648 రెడ్డిశేఖర్, 678 వెంకటరమణ, 685 శారద అక్క, 690 రత్నమ్మ, 549 కిషోర్ రెడ్డి, 554 అనంతరెడ్డి, 558 నరసింహారెడ్డి పేర్లు తొలగించకపోవడంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వరుస దొంగతనాలతో జనం బెంబేలు

పోలీసులు పట్టించుకోవడం లేదంటున్న యాదమరి మండల వాసుల ఆవేదన

యాదమరి, జనవరి 26: వరుస దొంగతనాలతో జనం బెంబేలెత్తుతున్నారు. అయినా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదని యాదమరి మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాదమరి పోలీసుస్టేషన్‌కు పర్లాంగు దూరంలో ప్రతి బుధవారం సంత జరుగుతుంది. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా సమీపంలో ఉన్న తమిళనాడులోని పరదరామి నుంచి కూడా కూరగాయలు, ఆవులను తీసుకొచ్చి అమ్ముతుంటారు. ఈ సంతకు దాదాపు ఐదువేల మంది వచ్చి వెళుతుంటారు. ఈ సందర్భంగా ఇక్కడికొచ్చే వారి సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలు నెలలో రెండు సార్లయినా చోరీకి గురవుతున్నాయి. వీటితో పాటు మండలంలో వ్యవసాయ పొలాల వద్ద ఇళ్లు కట్టుకుని ఉన్నవారి ద్విచక్ర వాహనాలు, ఆవులనూ వరుసపెట్టి ఎత్తుకెళ్లి పోతున్నారు. తాజాగా యాదమరికి చెందిన శిల్పి నాగరాజు అనే వ్యక్తి మండలంలోని రాచూరు వద్ద నాంచారమ్మ ఆలయ పనులు చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయన పల్సర్ బైక్‌ను ఈనెల 23వ తేదీన తీసుకెళ్లిపోయారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దాంతో ఆయనే సీసీ ఫుటేజీని సంపాదించి, పోలీసులకు చూపించినా స్పందన లేదని వాపోయారు. ఇకనైనా ఈ వరుస చోరీలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

కంటైనర్ బోల్తా : ఏడు బర్రెల మృతి



గో సంరక్షణ కేంద్రానికి తరలించనున్న బర్రెలు

విజయపురం, జనవరి 26: విజయపురం మండలంలోని ఆమగుంట పవర్ ప్లాంటు వద్ద కంటైనర్ బోల్తాపడటంతో ఏడు బర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాయుడుపేట నుంచి సుమారు రూ.20 లక్షల విలువ చేసే 30 బర్రెలను కంటైనర్‌లో తమిళనాడు షోలింగర్ సమీపంలోని నెమ్మలికి విక్రయానికి తరలిస్తున్నారు. ఆమగుంట వద్దకొచ్చేసరికి తిరుత్తణి వైపు నుంచి ఓ కారు అడ్డుగా రావడంతో కంటైనర్ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఏడు బర్రెలు మృతి చెందాయి. ఈ కళేబరాలకు పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించారు. మిగిలిన బర్రెలను గోసంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నట్టు సీఐ శ్రీనివాసంతి తెలిపారు.

పద్మశ్రీ ఆనందాచారి మూలాలు మన జిల్లావే



తిరుపతి (కల్చరల్), జనవరి 26: తిరుపతిలోని టీటీడీకి చెందిన శ్రీవేంకటేశ్వర శిల్పకళాశాల పూర్వ విద్యార్థి ఆనందాచారి వేలుకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై కళాశాల ప్రిన్సిపాల్ కూసం వెంకటరెడ్డి హర్షం ప్రకటించారు.ఆనందాచారికి పద్మశ్రీ రావడం శిల్పకళాశాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2022 సెప్టెంబరులో నాలుగురోజులు తిరుపతిలో నిర్వహించిన సదస్సులో కూడా ఆనందాచారి వేలు పాల్గొన్నారని, తన అనుభవాలను కళాశాల విద్యార్థులతో పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు.చిత్తూరు జిల్లా వెన్నంపల్లిలో 1952లో జన్మించిన ఆనందాచారి 1980లో దేవదాయ శాఖలో సహాయ స్థపతిగా చేరి అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాల్లో విధులు నిర్వహించారు. 2010లో పదవీ విరమణ చేసిన తరువాత ప్రస్తుతం శ్రీశైల దేవస్థానం స్థపతిగా ఉన్నారు. తెలంగాణలోని యాదాద్రి ఆలయం పునర్నిర్మాణంలో ప్రధాన స్థపతిగా సేవలందించారు. ఈయన ప్రతిభను గుర్తించిన పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం 2017లో ఆలయ శిల్పకళా విభాగంలో ప్రతిభాపురస్కారంతో గౌరవించింది.

డిప్యూటీ సీఎంగా పనిచేసి టికెట్ లేదంటే నీ పనితీరు తెలిసిపోయింది

● నారాయణస్వామిపై థామస్ విమర్శ

వెదురుకుప్పం, జనవరి 26: డిప్యూటీ సీఎంగా పనిచేసిన నారాయణస్వామికి జీడీనెల్లూరు టిక్కెట్ లేదంటే.. ఆయన పనితీరు తెలిసి పోయిందని టీడీపీ ఇన్‌చార్జి థామస్ విమర్శించారు. ఇంకా వైసీపీ వాళ్ల వాళ్ల కాళ్ల పట్టుకుని ఎస్సీల మనోభావాలను జగన్ పాదాల చెంత పెట్టి అవమానిస్తున్నారన్నారు. వెదురుకుప్పంలో శుక్రవారం జరిగిన 'జయహో బీసీ' సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నాకే ఇలాంటి అవమానం జరిగుంటే ఆత్మహత్య చేసుకునే వాడిని. కానీ, సిగ్గు లేకుండా డిప్యూటీ సీఎం విమానాశ్రయం వద్ద, సీఎం వాళ్ల ఇంటి వద్దకు వెళ్లి కూడా ప్రాధేయపడుతున్నారు. ఇంకా ఏ మోహం పెట్టుకుని వైసీపీలో తిరుగుతున్నారు? నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు చెప్పి ఓటు అడిగే దమ్ము కూడా నారాయణస్వామికి లేదన్నారు. డమ్మీ డిప్యూటీ సీఎంగా ఉంటూ నలుగురైదుగురు దొంగలతో ఇసుక, ఎర్రచందనం, ఇతర స్మగ్లింగును ప్రోత్సహించారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రాజకీయాలకు స్వస్తి పలికి ఉన్న పదవులకు రాజీనామా చేసి వెళ్లిపో' అంటూ తీవ్ర విమర్శ చేశారు.

ముందుగానే ఓటమి అంగీకరించిన జగన్ : నాని

చిత్తూరు సిటీ, జనవరి 26: తాను అధికారం నుంచి దిగిపోవడానికి సంతోషంగా ఉన్నానని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పిన సీఎం జగన్.. ముందుగానే వైసీపీ ఓటమిని తెలియజేశారని చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని వ్యాఖ్యానించారు. చిత్తూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డిని మరోసారి ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సంపద సృష్టించడం చేతకాక రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. వైసీపీ పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులు, కబ్జాలకే కాలం సరిపోయిందని ఎద్దేవా చేశారు. నేతలు సురేంద్రకుమార్, కోదండయాదవ్, త్యాగరాజన్, మోహన్‌రాజ్, అశోకన్ తదితరులు పాల్గొన్నారు.

పారిపోవడానికి సిద్ధంగా సీఎం: భాను

నగరి: ప్రజల తిరుగుబాటును గమనించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి పారిపోవడానికి సిద్ధంగా ఉన్నారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాశ్ ఆరోపించారు. అందుకే హ్యాపీగా దిగిపోతానంటూ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. నగరిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దుర్మార్గపు, దౌర్జన్యపాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక్క చాన్సంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిన జగన్‌రెడ్డిని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నేతలు రమేష్‌బాబు, శివకుమార్‌రెడ్డి, శ్రీనివాసన్, బాలాజీ, రుక్మం.బాలాజీ, గుణశేఖర్, సురేష్‌నాయుడు, ఆనందరెడ్డి, మురళి, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

నన్ను పోలీసు స్టేషనులో కొట్టించారు

● టీడీపీలో చేరిన వైసీపీనేత మహేంద్రయాదవ్ ఆవేదన



మహేంద్రయాదవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న థామస్

గంగాధరనెల్లూరు, జనవరి 26: వైసీపీ నేతగా ఉన్న తనను కేసుల్లో ఇరికించి, పోలీసు స్టేషనులో కొట్టించారని గంగాధరనెల్లూరు మండలం అగరమంగళం పంచాయతీ ద్వారకానగరం మాజీ సర్పంచ్ క్రిష్ణమందడి కుమారుడు మహేంద్రయాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. తనకే అన్యాయం జరిగితే వైసీపీ నేతలు ఎవరూ ప్రశ్నించలేదన్నారు. అందుకనే బీసీ నేతలకు గౌరవం ఇవ్వని వైసీపీని వదిలి టీడీపీలో చేరినట్లు మీడియాకు తెలిపారు. ఈయన శుక్రవారం పలువురు స్థానికులతో కలిసి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి థామస్ ఆధ్వర్యంలో పార్టీ మారారు. టీడీపీ నేతలు శ్రీధర్‌యాదవ్, కోదండయాదవ్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీది అరాచక పాలన

జీడీనెల్లూరు టీడీపీ ఇన్‌చార్జి థామస్


ఐక్యతను చాటుతున్న టీడీపీ నాయకులు

వెదురుకుప్పం, జనవరి 26: నాలుగున్నరేళ్ల వైసీపీ పాలన అంతా అరాచకమేనని జీడీనెల్లూరు టీడీపీ ఇన్‌చార్జి థామస్ ఆరోపించారు. శుక్రవారం వెదురుకుప్పంలో జరిగిన జయహో బీసీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను చిన్నచూపు చూడటం, వారిపై అఘాయిత్యాలు, అక్రమ కేసులు పెట్టడమే పనిగా వైసీపీ ప్రభుత్వం పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబును సీఎంగా చూడాలన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బలగం, డబ్బు.. దేనితో ఢీకొట్టాలని వైసీపీ చూసినా తాను సిద్ధమేనని స్పష్టం చేశారు. డిప్యూటీ మంచి పాలనకు చంద్రబాబు రావాల్సిందే అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికి పార్టీ కండువా కప్పి థామస్ పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశానికి ముందుగా పీఏసీఎస్ కార్యాలయం సమీపం నుంచి సభా ప్రాంగణం వరకు పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చారు. సమావేశంలో టీడీపీ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటరు గురుసాల కిషన్‌చంద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఆర్‌రాజన్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రవియాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, దాసరి సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కోలా జయచంద్ర, యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, వాణిజ్య విభాగం జీడీనెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు బట్టే చాణిక్యప్రతాప్, టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు గాలి బాబునాయుడు, టీఎన్‌టీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కావలి చక్రి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు పి.మోహన్‌మురళి, చెంగ్రాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే వచ్చా

గంగాధరనెల్లూరు, జనవరి 26: రాజకీయాల్లోకి సంపాదనకోసం కాదు.. ప్రజాసేవకోసమే వచ్చానని టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ థామస్ అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ, మన ఇంటికి మన డాక్టర్ థామస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అగరమంగళం పంచాయతీలో నేతలతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, సంక్రాంతికానుక దుస్తుల బ్యాగ్‌లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో కిరాతక ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి భీమనేని చిట్టిబాబునాయుడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, యాదవసాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, మండల అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి దేవసుందరం, అగరమంగళం పంచాయతీకి చెందిన నేతలు మోహన్ రెడ్డి, పురుషోత్తంనాయుడు, మునిరత్నంనాయుడు, ప్రభాకర్‌రెడ్డి, విశ్వనాధ ఆచ్చారి, వెంకట్రాయులు, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



పూతలపట్టు, జనవరి 26: అంబేడ్కర్ సర్కిల్ వద్ద వడ్డేపల్లి టీడీపీ ఎంపీటీసీ విజయలక్ష్మి తన సొంత నిధులతో శుక్రవారం అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. మాజీ మండల కన్వీనర్ ప్రతాపనేని చంద్రమౌళి, నాయకులు నేతాజి, హరి, ఏకాంబరం, వీరభద్రయ్య, భాస్కర్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

నింద్రలో 29న టీడీపీ బీసీ గర్జన


సమావేశంలో ప్రసంగిస్తున్న వెంకటేశ్వరరావు

నింద్ర, జనవరి 26: నింద్ర పంచాయతీ మిట్ట కండ్రిగ (తొమ్మిదవ మైలు బెల్లం కంపెనీ) వద్ద టీడీపీ బీసీ గర్జన ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపుతో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై శుక్రవారం నింద్రలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. నగరి ఇన్‌చార్జి గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో కార్యదర్శి విజయ్‌కుమార్, జనసేన అధ్యక్షుడు శివలింగం, ప్రధాన కార్యదర్శి రాకేష్, టీడీపీ నాయకులు వెంకటేశుల నాయుడు, చిట్టిబాబు, బాబుయాదవ్, మనోజ్, దొరస్వామినాయుడు, కృష్ణయ్య, ప్రభు, కోటి, సంపూర్ణమ్మ, ప్రసాద్ రెడ్డి, బుజ్జి, మురళినాయుడు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చిత్తూరు రూరల్, జనవరి 26: చిత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి మిట్ట 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం పెనుమూరు, జీడీ నెల్లూరు, పాలసముద్రం మండలాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈఈ పద్మనాభపిళ్లై శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'మండలిలో మాస్టారు' పుస్తకానికి ప్రశంసలు


ప్రసంగిస్తున్న విఠపు బాలసుబ్రహ్మణ్యం

చిత్తూరు (సెంట్రల్), జనవరి 26: మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం రచించిన మండలిలో మాస్టార్ పుస్తకం పలువురి ప్రశంసలు అందుకుంది. శుక్రవారం విజయం డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో పుస్తక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ.. 16 ఏళ్లపాటు శాసన మండలి ప్రసంగాలు పుస్తక రూపంలో తెచ్చిన ఏకైక వ్యక్తి విఠపు అని కొనియాడారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు గిరిధర్ మాట్లాడుతూ మండలిలో ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తిగా బాలసుబ్రహ్మణ్యంను అభివర్ణించారు. కార్యక్రమంలో రమణ, జయంతి, చంద్రమనాయుడు, బాల చైతన్య, సుధాకర్, అరుణశివప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరపాలక కౌన్సిల్ సమావేశం

చిత్తూరు, జనవరి 26: చిత్తూరు నగరపాలక సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని మేయర్ అముద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎక్స్‌అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

వీధి వ్యాపారులకు తోపుడు బండ్ల వితరణ

చిత్తూరు, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మురకంబట్టులో వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, బస్తా బియ్యం, 120 మంది పేదలకు రెండేసి చొప్పున దుప్పట్లను చిత్తూరు వైసీపీ సమన్వయకర్త విజయానంద రెడ్డి వితరణ చేశారు. డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

చుడా ఏవోగా నరసింహారెడ్డి

చిత్తూరు, జనవరి 26: చుడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)గా నరసింహారెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఈయన ప్రస్తుతం కడప జిల్లా పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ ఏవోగా ఉన్న జబ్బార్.. మైదుకూరు కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

త్రివర్ణ పతాక రెపరెపలు

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి.. రిపబ్లిక్ డే ప్రాముఖ్యాన్ని తెలియజేశారు.


బంగ్లాలో కుటుంబీకులతో కలిసి జెండా వందనం చేస్తున్న కలెక్టర్ షన్మోహన్


కలెక్టరేట్‌లో జెండావిష్కరణ చేస్తున్న జేసీ శ్రీనివాసులు


అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు డీఆర్వో రాజశేఖర్ పుష్పాంజలి


జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో..

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 26: కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ షన్మోహన్ తన కుటుంబీకులతో కలిసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. కలెక్టరేట్‌లో జేసీ శ్రీనివాసులు జెండావిష్కరణ చేయగా, స్పందన హాలులో అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు జేసీ, డీఆర్వో రాజశేఖర్ తదితరులు పుష్పాంజలి సమర్పించారు. కలెక్టరేట్ ఏవో కులశేఖర్, పలు విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డీఐజీ గిరిబాబు, పి.ఉషారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్‌రిజిస్ట్రార్లు రహంతుల్లా, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. సీఈవో ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఆర్.రమ్య, పీఆర్ఐ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, పీఐయూ ఈఈ రమణయ్య, డీఎల్డీవో రవికుమార్, డీఈలు బోగారెడ్డి, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

చిత్తూరు కోర్టులో..



చిత్తూరు లీగల్, జనవరి 26: చిత్తూరు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పాత కోర్టు వద్ద ఉన్న న్యాయవాదుల సంఘం భవనం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాజేంద్ర రెడ్డి, నేతలు అశోక్ ఆనంద్ యాదవ్‌తోపాటు పలువురు నేతలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐ నాగరాజరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శిరీష రెడ్డి, విజయకుమారి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో నాగేశ్వరరావు, ఉపాధి కార్యాలయం ఎదుట ఏపీవో కిరణ్ కుమార్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. బడుల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఎంపీపీ అమరావతి, పూతలపట్టు వైసీపీ ఇన్‌చార్జి సునీల్ కుమార్, కన్వీనర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గుడిపాల: టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, వసంతాపురం సచివాలయంలో సర్పంచ్ రజినీకాంత్, ఎంపీటీసీ విజయలక్ష్మి, కుప్పిగానిపల్లిలో జైభీమ్ యూత్, బొమ్మసముద్రం ప్రిన్సిపాల్ శరత్చంద్ర ఆధ్వర్యంలో జాతీయ, అంబేడ్కర్ పతాకాలను ఎగురవేశారు. నేతలు చంద్రమోహన్, ఉదయ, కిట్టు, రవి నాయుడు, కుప్పిగానిపల్లి జైభీమ్ యూత్ సభ్యులు పురుషోత్తం, కిరణ్‌కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.


టీడీపీ కార్యాలయంలో..

పాలసముద్రం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామనాథరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ బాబు, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోహన్‌కృష్ణ, వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఏవో డిల్లిబాబు, ఉపాధి కార్యాలయం ఎదుట ఏపీవో మార్గరెట్, ఎంఈవో కార్యాలయం ఆవరణంలో ఎంఈవో రాజేంద్ర ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

పూతలపట్టు: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో గౌరి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రామ్‌భూపాల్‌తో పాటు పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. పాలకూరులోని ప్రాథమిక పాఠశాల వద్ద టీడీపీ నేతలు అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నేత యువరాజులు నాయుడు, నాయకులు ప్రమోద్, గురుస్వామి, రజిని, కార్యకర్తలు పాల్గొన్నారు.


ట్రాన్స్‌కో కార్యాలయంలో..

విజయపురం: ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీడీవో చంద్రమౌళి, తహసీల్దార్ వెంకట్రాయలు, ఎమ్మార్సీలో ఎంఈవో ఆంజనేయులు, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ లోకనాథం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో అధికారులు, చైర్మన్లు, పాఠశాలల్లో హెచ్ఎంలు జెండా ఎగురవేశారు. సచివాలయాల్లోనూ జెండావిష్కరణ జరిగింది. ఎంపీపీ జమున, జడ్పీటీసీ రేవతి, వైస్ ఎంపీపీ మంజు బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ జెన్నూరాజ్, ఎంపీడీవో కృష్ణయ్యలు జెండా ఎగురవేశారు. కాగా.. రెవెన్యూ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ కె.అజిత్ ఉత్తమ కంప్యూటర్ అవార్డును కలెక్టర్ నుంచి స్వీకరించడంతో ఆయన్ను పలువురు సిబ్బంది సన్మానించారు. ఏపీవో చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐరాల: ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీడీవో నాగరాజు, తహసీల్దార్ సుశీల, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ పూర్ణలత, ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రెడ్డిరామరాజు, కాణిపాకం ఆలయం వద్ద చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోమల జాతీయ జెండాను ఎగురవేశారు. ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఈవోలు ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు రమేష్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లె: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో, దిగువమాఘంలోని అమరరాజా విద్యాలయంలో, వినాయక విద్యామందిరం పాఠశాలలో, ప్రభుత్వ బడుల్లోనూ గణతంత్ర దిన వేడుకలు జరిగాయి.

పెనుమూరు: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద తహసీల్దార్ కళావతి, ఎంపీడీవో నీలకంఠంరెడ్డి జెండా ఎగురవేశారు. ఉపాధి, డ్వాకా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కరుణాకరన్, ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈవో భాస్కర్ నాయుడు, ప్రభుత్వ బడుల్లో హెచ్ఎంలు జాతీయ జెండా ఎగురవేశారు.

నగరి కోర్టులో..

నగరి, జనవరి 26: నగరి మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి విష్ణువర్మ, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సుజన, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సురేష్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలగే మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లోనూ వేడుకలు జరిగాయి.



నగరి కోర్టులో.. మున్సిపల్ కార్యాలయంలో..

కార్వేటినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలు జరిగాయి.

నింద్ర: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దీప, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భగవతి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ మునికృష్ణారెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈవో శ్రీధర్ రాజు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో తులసి, సచివాలయంలో సర్పంచ్ వసంతబాబురెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శివశంకర్‌లు జెండాను ఎగరవేశారు.

గంగాధరనెల్లూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇన్బనాధన్, డీటీ తులసీరామ్, ఎంపీడీవో ఆఫీస్‌లో ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్, ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీవో వినతశ్రీ, పంచాయతీరాజ్ డివిజన్ ఆఫీస్‌లో డీఈఈ జయచంద్రారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ ఆంజినేయులురెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈవో-2 గుణశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండావిష్కరణ చేశారు.

చిత్తూరు రూరల్: చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య జెండా ఎగురవేశారు. ఏవో రామాంజనేలు, సిబ్బంది పాల్గొన్నారు. పీవీకేఎన్ కళాశాల ఆవరణలో పీవీకేఎన్ వాకర్స్ అసోసియేషన్ యోగా భవనంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు విశ్వనాథ్, సభ్యులు పాల్గొన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు (సెంట్రల్): బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర చౌదరి, జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు బాబు, రవికుమార్, గురుగణేష్, చిట్టిబాబు, షణ్ముగం, మోహన్, కరుణాకర సిద్ధి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలను ఎగుర వేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

చిత్తూరు సిటీ: జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రకుమార్, నేతలు చంద్రప్రకాష్, కటారి హేమలత, గురజాల జగన్మోహన్, త్యాగరాజన్, ఫైరోజ్, జాఫర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీటీసీ నిరంజన్ రెడ్డి, ఆర్టీవో సునీల్ కుమార్, ఎంవీఐలు వాసుదేవరెడ్డి, రాజేశ్వరరావు, దీపిక, మురళి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు(సెంట్రల్): జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో డీఈవో విజయేంద్రరావు, ఉప విద్యాశాఖ కార్యాలయంలో డీవైఈవో చంద్రశేఖర్‌లు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. పలు బడుల్లోనూ వేడుకలు జరిగాయి.



జిల్లా రవాణాశాఖ, టీడీపీ కార్యాలయాల్లో..



చిత్తూరులోని బృందావన్, హార్వర్డ్ స్కూల్స్‌లో ప్రదర్శనలు

చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో..


జెండా వందనం చేస్తున్న మేయర్ అముద, కమిషనర్ అరుణ

చిత్తూరు, జనవరి 26: నగరపాలక కార్యాలయంలో మేయర్ అముద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కమిషనర్ అరుణతో కలిసి ప్రసంగించారు. ఉత్తమ విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఇటీవల కార్మికుల సమ్మె నేపథ్యంలో పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్లు ఉన్ని కృష్ణన్, శశికుమార్, వెంకటరమణ, సీప్యాక్ నిర్వాహకులు రాంబాబు, హెచ్ఆర్సీ శోభారాణి, జర్నలిస్టు హేమంత్‌కుమార్‌లకు ప్రశంసాపత్రాలను అందించి, అభినందించారు. ఏసీపీ రామకృష్ణుడు, వార్డు కార్యదర్శులు, అధికారులు, పీహెచ్ వర్కర్లు, డ్రైవర్లు, తదితరులకు కూడా ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో ఏసీ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్‌వో లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వరరెడ్డి, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

చిత్తూరు కల్చరల్, జనవరి 26: పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవంలో డీఈవో విజయేంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. భరతమాతకు వందనం అంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆపాఠశాల మ్యూజిక్ ఉపాధ్యాయని పారిజాతంను కలెక్టర్‌తోపాటు అధికారులు అభినందించారు. నగరపాలక వరదప్ప నాయుడు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన చెయ్యెత్తి జైకొట్టు అంటూ దేశభక్తిని, మనసుతో మనిషిని గెలుచు అంటూ విజయం స్కూల్, మై దేశ్ అంటూ లిటిల్ ఫ్లవర్ స్కూల్, మనదేశం భారతదేశం అంటూ కస్తూర్బా పాఠశాల, యహ పదం పదం అంటూ న్యూయార్క్ పాఠశాల, పంజాబి జానపద నృత్యంతో ఆర్కే విద్యాలయ, తేనెలతేటల మాటలతో క్యాంఫర్డ్ స్కూల్, హిందీ పేరడీ గీతాల నృత్యంతో రెయిన్‌బో పాఠశాలల విద్యార్థులు ఆకట్టుకున్నారు.

చిన్నారికి కలెక్టర్ అభినందన



చిత్తూరు కలెక్టరేట్: పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో గాబ్రియేలు పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న అమీనా అనే విద్యార్థిని ఆంగ్లంలో చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ చిన్నారిని అభినందించారు. అనంతరం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, పద్యాలు పాడే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఒక్కొక్కరికీ రూ.2వేల నగదు బహుమతితోపాటు జ్ఞాపికను కలెక్టర్ అందజేశారు. వీరిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నారు.

ప్రతిభకు ప్రశంస


కలెక్టర్, ఎస్పీల ద్వారా ప్రశంసాపత్రాలను అందుకున్న గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ నాయుడు, హెడ్‌కానిస్టేబుల్ రామారావు, పూతలపట్టు తహసీల్దార్ విజయభాస్కర్, వెదురుకుప్పం విద్యుత్ ఏఈ పి.రామాంజనేయులు , ఏపీఎం బి.కవిత, నింద్ర మండలంలోని జడ్పీహెచ్ఎస్‌లో బయోలాజికల్ సైన్స్ టీచర్ సుమిత్రారెడ్డి, రెడ్ క్రాస్ ఉద్యోగి చిరంజీవి

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పాకాల, జనవరి 26 : పాకాల-దామలచెరువు రోడ్డు గుమ్మడివారి ఇండ్లు సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఐరాల సమీపంలోని నగరికి చెందిన రవి (40), రాజా కోళ్ల ఫారమ్‌లో పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం వీరిద్దరూ మోటారు సైకిల్‌పై కోళ్లను తీసుకుని పాకాల వైపు వస్తుండగా గుమ్మడివారి ఇండ్లు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో రవి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం తొలుత చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి సీఎంసీకి తీసుకెళ్లారు. తర్వాత తిరుపతి రుయాస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. గాయాలైన రాజా చికిత్స పొందుతున్నాడు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చంద్రన్న' బస్సుయాత్రకు తరలిరండి: టీఎన్‌టీయూసీ


మీడియాతో మాట్లాడుతున్న టీఎన్‌టీయూసీ నాయకులు

నగరి, జనవరి 26: చంద్రన్న కార్మిక బస్సుయాత్రకు తరలిరావాలని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు పిలుపునిచ్చారు. నగరి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టెక్కలి నుంచి ప్రారంభమైన బస్సుయాత్ర శనివారం సాయంత్రం నగరికి వస్తుందన్నారు. పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగే సన్నాహక ఏర్పాట్లపై జరిగే సమావేశానికి కార్యకర్తలు తరలిరావాలన్నారు. ముఖ్యఅతిథిగా నగరి టీడీపీ ఇన్‌చార్జి భాను ప్రకాష్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామరాజు పాల్గొంటారని చెప్పారు. నాయకులు జ్యోతినాయుడు, బాలాజీ, గాలి, బాబునాయుడు, మాణిక్యవాసన్, ఆనందరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

చిత్తూరు సిటీ, జనవరి 26: టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని కార్యకర్తలకు నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం 17, 18 డివిజన్లలోని గిరింపేట, కాజూరు తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో గడప గడపకు 'రా.. కదలిరా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ విస్మరించి.. ప్రజలను మోసం చేశారని చెప్పారు. ఇపుడు మరోసారి జనాన్ని మోసం చేయడానికి జగన్ సిద్ధమవుతున్నారన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నేతలు సురేంద్రకుమార్, చంద్రప్రకాష్, కటారి హేమలత, గురజాల జగన్మోహన్, కాజూరు బాలాజి, దుర్గాచౌదరి, రాజశేఖర్, వరలక్ష్మి, గౌతమ్, కాజూరు రాజేష్, శ్రీదుర్గ తదితరులు పాల్గొన్నారు.


రా కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీనేతలు

'కెమిస్ట్, డ్రగ్గిస్ట్' నూతన కార్యవర్గం



చిత్తూరు రూరల్, జనవరి 26: చిత్తూరు జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా నరేష్‌బాబు, జిల్లా కార్యదర్శిగా బాబునాయుడు, కోశాధికారిగా రాజప్ప శెట్టిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు వీవీ రత్నం హాజరవగా, నాయకులు రంగారెడ్డి, చిట్టిబాబు, శికుమార్, నరసింహులు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి: యూటీఎఫ్


గాంధీ విగ్రహం వద్ద యూటీఎఫ్ నేతల నిరసన

చిత్తూరు (సెంట్రల్), జనవరి 26: ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ నాయకులు శుక్రవారం గాంధీ విగ్రహ కూడలిలో నిరసన తెలిపారు. ఉద్యోగులకు పీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవు, పీఆర్సీ, డీఏ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. అంతకుముందు యూటీఎఫ్ కార్యాలయం నుంచి డీఈవో కార్యాలయం మీదుగా గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్‌నాయుడు, మణిగండన్, సుధాకర్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.